

ఉద్యాన్ పార్కును ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బోర్డు నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ

కంటోన్మెంట్ ఉద్యాన్ పార్కు ప్రారంభం

మారేడ్‌పల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ కాలనీలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు వేల చదరపు గజాలలో అన్ని హంగులతో నిర్మించిన కంటోన్మెంట్ ఉద్యాన్ పార్కును కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఉద్యాన్ పార్కులో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్కు, స్కేటింగ్ స్టేడియం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం కలిగిన మైదానాన్ని స్థానిక కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు ప్రెసిడెంట్ కె.సోమశేఖర్, బోర్డు నామినేటెడ్ మెంబర్ జి.రామకృష్ణ, సీఈఓ మధుకర్ నాయక్, ఇంజనీర్‌లు, అధికారులు, నాయర్, గోపాలదాస్ కృష్ణ, ఉమాశంకర్, ఫణికుమార్, దినేష్, ఎం.రాజకుమార్, దేవేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సూచనలతో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో

● ఎంపీ డాక్టర్ లక్ష్మణ్



ఉపాధ్యాయుల అభిప్రాయాలను డ్రాప్ బాక్స్ ద్వారా సేకరిస్తున్న డాక్టర్ లక్ష్మణ్

సికింద్రాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల సలహాలు, సూచనలతోనే బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో రూపొందిస్తామని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ మేనిఫెస్టో రూపొందించనున్న నేపథ్యంలో అన్నివర్గాల ప్రజల సూచనలు తీసుకోవడంలో భాగంగా గురువారం సికింద్రాబాద్ ఆర్‌బీఆర్ సిద్ధాంతి కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది అభిప్రాయాలను డ్రాప్‌బాక్స్ ద్వారా సేకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కళాశాల చైర్మన్ పి.ఎల్.శ్రీనివాస్, ఓబీసీ మహిళా మోర్చా అధికార ప్రతినిధి అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా సమ్మేళనాలను విజయవంతం చేయాలి

బర్కత్‌పుర, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో నిర్వహించే ఓబీసీ మోర్చా సమ్మేళనాలను విజయవంతం చేయాలని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభసభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ నెల 10న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని, దీనిలో కులసంఘాలను భాగస్వాములను చేయాలని సూచించారు. గురువారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ టి.రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, నాయకులు చంద్రశేఖర్, ఎడెల్లి అజయ్ కుమార్, సి.కృష్ణగౌడ్, సందీప్‌సాయి, వినయ్‌కుమార్, లక్ష్మీనారాయణ, మేకల సారంగపాణి, పూస రాజు, నలంద్రి శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్'

హైదరాబాద్, మార్చి7 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నేత కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జెల కాంతం విమర్శించారు. రాజకీయాలపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో గజ్జెల కాంతం విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ తెచ్చిన అన్ని చట్టాలకు మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలిశారని.. ప్రధానిని ఒక ముఖ్యమంత్రి పెద్దన్న అంటే తప్పేమీ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల అవసరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసమే సీఎంగా రేవంత్‌రెడ్డి పీఎం మోదీకి వినతిపత్రాలు ఇచ్చారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని అందుకే బీఎస్పీతో సైతం పొత్తుకు సిద్ధపడుతున్నారని విమర్శించారు.

రసాయనశాస్త్రంలో విస్తృత పరిశోధనలు జరగాలి

తార్నాక, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని రసాయనశాస్త్రంలో పరిశోధనలు మరింత విస్తృతంగా జరపాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సీయూ) మాజీ వీసీ ప్రొ.గోవర్ధన్ మెహతా అన్నారు. నేచర్ ఇన్‌స్పైర్డ్ ఇనిషియేటివ్స్ ఇన్ కెమికల్ ట్రెండ్స్ అనే అంశంపై తార్నాకలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొ. గోవర్ధన్ మెహతా మాట్లాడుతూ మానవజాతి ఆరోగ్య పరిరక్షణకు రసాయనశాస్త్రం, జీవశాస్త్రంలో సమన్వయంతో కలిసి పనిచేసినప్పుడే అద్భుత ఫలితాలను సాధించవచ్చన్నారు. సదస్సు కన్వీనర్ డా. సీహెచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌తరాలకు ఉపయోగపడేవిధంగా నూతన ఆవిష్కరణలు ఎలా చేయాలనే దానిపైన మూడురోజుల అంతర్జాతీయ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డా.చంద్రశేఖర్, ఐఐసీటీ డైరెక్టర్ డా.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిద్దెతోటలు సాగుచేసిన వారికి పురస్కారాలు

హైదరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మిద్దెతోటలు సాగుచేసిన వారికి రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. హైదరాబాద్‌లోని ఎఫ్‌టీసీసీఐలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని 24 మందికి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రైతునేస్తం కార్యక్రమంలో మిద్దెతోటల అంశాన్ని కూడా చేరుస్తామని హామీ ఇచ్చారు. మహిళలు మిద్దెతోటలపై దృష్టిపెట్టాలని, ఇంటిల్లిపాదికి అవసరమయ్యే కూరగాయలు పండించాలని, ఆరోగ్య తెలంగాణను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, పిన్నక పద్మ పాల్గొన్నారు.

పిస్తాహౌజ్‌లో దాడికి పాల్పడిన ఆరుగురి రిమాండ్

రాజేంద్రనగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఈ నెల 3న అర్ధరాత్రి 12:30 గంటలకు ఉప్పర్‌పల్లి పిస్తాహౌజ్‌లోకి వెళ్లి అక్కడ భోజనాలు చేస్తున్న కస్టమర్లతో పాటు సిబ్బందిపై దాడి చేసిన కేసులో ఆరుగురు వ్యక్తులను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. నౌ నంబర్‌కు చెందిన అయూబ్, తాజుద్దీన్, బాబా, షరీఫ్, బబ్లూ అలియాస్ ఇమ్రాన్, ముస్తాఫా పిస్తా హౌజ్‌కు వెళ్లి అర్ధరాత్రి బిర్యానీ అడిగారు. సమయం మించిపోయింది. బిర్యానీ లేదని అక్కడున్న మేనేజర్ మతిన్ తెలిపాడు. దీంతో రెచ్చిపోయిన ఆ ఆరుగురు వ్యక్తులు హోటల్‌లో ఉన్న వారిపై, సిబ్బందిపై దాడి చేశారు. మేనేజర్ మతిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఘనంగా మహిళా దినోత్సవం



కార్యక్రమంలో ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీ రేఖారాణి



విజేతలకు బహుమతి అందజేస్తున్న డీఎంసీ సేవా ఇస్లావత్, యూసీడీ ప్రాజెక్ట్ అధికారి వెంకటకిషన్

బంజారాహిల్స్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఒకప్పటితో పోలిస్తే ప్రస్తుతం మహిళలను కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు ఎంతో ప్రోత్సహిస్తున్నారని, ఇది మహిళలు మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడుతుందని ఐఏఎస్ అధికారి, ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీ రేఖారాణి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీలో వివిధ విభాగాల మహిళా అధ్యాపకుల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు చేసే ప్రతి పనిలో మగా, ఆడ తేడా చూసేవారని, ప్రస్తుతం మహిళలు అన్నిరంగాల్లో పోటీ పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ కోనేరు, లా కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరి, డాక్టర్ లక్ష్మి, ఫాతిమా, విభా ఆస్థానా, ఎన్‌బీవీ. లక్ష్మీ కుమారి, డాక్టర్ ఇష్రత్ ఎం.మీర్జానా పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

యుసుఫ్‌గూడ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మహిళా దినోత్సవం సందర్భంగా జీహెచ్‌ఎంసీ యూసుఫ్‌గూడ సర్కిల్-19 ఆధ్వర్యంలో గురువారం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల సభ్యులు బారీగా పాల్గొన్నారు. పోటీలో ప్రత్యేక బహుమతి కోమల్, ప్రథమ బహుమతి సంకీర్తన, రెండో బహుమతి భాగ్యలక్ష్మి, మూడో బహుమతి రాజకుమారిలకు డీఎంసీ సేవా ఇస్లావత్, యూసీడీ ప్రాజెక్ట్ అధికారి వెంకటకిషన్ అందజేశారు.

9 నుంచి మహిళలకు ఆటల పోటీలు

వెంగళరావునగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఈనెల 9 నుంచి 11 వ తేదీ వరకు మహిళలకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడె సాంబశివరావు, ఎం.కల్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈనెల 9న డీ-బ్లాక్ పార్కు వద్ద 50 సంవత్సరాలలోపు ఉన్న వారికి లెమన్, స్పూన్ పరుగు, మ్యూజికల్ చైర్స్, 50 సంవత్సరాల పైబడిన వారికి స్పీడ్ వాక్, 10, 11న కమ్యూనిటీ హాల్ రెండో అంతస్తులో వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 12న సాయంత్రం మహిళా అభ్యుదయంపై వక్తృత్వ పోటీలు, అదే రోజు మహిళా దినోత్సవ వేడుకలు, పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్, కార్పొరేటర్ దేదీప్య, సినీనటి గాయత్రి భార్గవి పాల్గొంటారన్నారు. ఆటల పోటీల్లో పాల్గొనాలను కునే వారు ఈనెల 9వ తేదీ లోపు శ్రీ సాగి రామకృష్ణం రాజు కమ్యూనిటీ హాల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చునన్నారు.

మహాశివరాత్రి పర్వదినానికి సర్వం సిద్ధం



బ్రహ్మకుమారీస్ రాజయోగ సెంటర్‌లో శివరాత్రి వేడుకలను ప్రారంభించిన కార్పొరేటర్ కవితారెడ్డి

బంజారాహిల్స్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఉదయం మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఏక రుద్రాభిషేకం, సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం, రాత్రి లింగోద్భావనతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఈవో లావణ్య తెలిపారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-14లోని బ్రహ్మకుమారీస్ సెంటర్ గురువారం శివరాత్రి వేడుకలను కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ప్రారంభించారు. ఈ వేడుకల్లో శివ చరిత్రను వినిపించేందుకు పలు కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

● **వెంగళరావునగర్:** వెంగళరావునగర్ డివిజన్‌లోని ఆలయాలు మహాశివరాత్రి ముస్తాబయ్యాయి. వెంగళరావునగర్ ప్రధాన రహదారి రామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలోని దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం, జీటీఎస్ కాలనీలోని భవానీ శంకర స్వామి ఆలయం, మధురానగర్ హెచ్- బ్లాక్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయి. దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 4.30 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం శివ కల్యాణం, రాత్రి 12గంటలకు లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామని ఈఓ జి.సత్యనారాయణ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద ఏర్పాటులు చేపట్టారు.

12 గంటల వరకే పని చేయించాలి



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, పారిశుధ్య కార్మికులు

పంజాగుట్ట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఎండలు తీవ్రమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో జీహెచ్‌ఎంసీ పరిధిలో పారిశుధ్య కార్మికులతో మధ్యాహ్నం 12 గంటల వరకే పని చేయించాలని సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ కన్వీనర్ రాపర్తి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు యాదగిరినగర్‌లో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎండాకాలం ప్రారంభం కాకముందే 20 సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా ఎండలు మండుతున్నాయని, పారిశుధ్య కార్మికులతో మధ్యాహ్నం 12 గంటల వరకే పని చేపించి, హాజరు వేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చి పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించక పోతే తమ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నగేష్, సుగుణమ్మ, యాదగిరి జ్యోతి, స్వప్న, గోపమ్మ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

'రెండు నెలల వేతనాలు చెల్లించాలి'

ఎర్రగడ్డ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జనవరి, ఫిబ్రవరి నెలల వేతనాలు ఇపటి వరకు ఇవ్వలేదని కార్మికులు హాస్పటల్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపర్తి అశోక్ మాట్లాడుతూ.. ఆల్ సర్వీస్ గ్లోబల్ కాంట్రాక్ట్ 15 నెలల నుంచి జీతాలు సరిగా ఇవ్వడం లేదని అన్నారు. డీఎంఈ ఆర్డర్ ప్రకారం నెలకు ఒక కార్మికుడికి రూ.12,093 ఇవ్వాలని, కానీ రూ.11,000 ఇస్తున్నారని తెలిపారు. కార్మిక చట్టం ప్రకారం ప్రతినెల 7వ తేదీలోపు జీతాలు ఇవ్వాలని, రెండు నెలలైనా జీతాలు ఇవ్వలేదని, జీతాలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. యాజమాన్యం స్పందించకపోవతే కాంట్రాక్టు ఆఫీస్, డీఎంఈ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఓం ప్రకాష్, అమరేందర్, భిక్షపతి, పుష్ప, భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

పై అంతస్తుల్లో హలీం బట్టీలు పెట్టొద్దు



హలీం వ్యాపారులు, అధికారులతో సమావేశమైన జోనల్ కమిషనర్ హేమంత్ బొర్కాడే సహదేవరావు

ఖైరతాబాద్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): హలీం వ్యాపారులు పరిశుభ్రమైన వాతావరణంలో, శుభ్రమైన పాత్రల్లో హలీంను తయారుచేయాలని జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ బొర్కాడే సహదేవరావు సూచించారు. గురువారం ఆయన ఖైరతాబాద్‌లోని జోనల్ పరిధిలోని హలీం వ్యాపారులు, జీహెచ్‌ఎంసీ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రంజాన్ మాసంలో నగరంలో హలీంకు ఉన్న ప్రత్యేకతతో చాలా ప్రాంతాల్లో బట్టీలు ఏర్పాటు చేసి విక్రయిస్తుంటారని వాటిని అధికారులు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. హలీం తయారు చేసే పాత్రలు రాగితో తయారవుతాయని, వాటికి నికల్ కోటింగ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హలీం కోసం వినియోగించే మటన్, చికెన్‌లు జీహెచ్‌ఎంసీ స్లాటర్ హౌజ్‌లనుంచే వచ్చేలా చూడాలని, స్టాంపు ఉన్న మాంసాహారాన్నే వినియోగించాలని పేర్కొన్నారు. హలీం బట్టీలను పైఅంతస్తుల్లో పెట్టరాదని, పిల్లర్ల పక్కన సైతం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హలీం కోసం వినియోగించే నూనె నాణ్యతగా ఉండాలని, కలర్లు వాడకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు. జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీలు, అన్ని సర్కిళ్ల వెటర్నరీ అధికారులు, వైద్యాధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో పాటు పలువురు హలీం వ్యాపారులు పాల్గొన్నారు.

కలిసి జీవిద్దామని మోసం చేశాడు

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

యుసుఫ్‌గూడ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): నీవంటే నాకు ఇష్టం.. పెళ్లి చేసుకొని కలిసి జీవిద్దాం... అని చెప్పి కొన్నాళ్ల తరువాత మోసం చేసి వెళ్లాడని ఓ మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం పెద్దసీది గ్రామానికి చెందిన మహిళకు ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి గజపతి జిల్లాకు చెందిన నారాయణ అనే వ్యక్తితో 2005లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు పుట్టారు. దంపతులిద్దరూ జీవనోపాధి కోసం నగరానికి వచ్చారు. నారాయణ నగరానికి వచ్చిన కొంత కాలానికి మద్యానికి బానిసై భార్యను వేధిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆమె తన భర్త నుంచి 2020లో విడిపోయి యూసుఫ్‌గూడ యాదగిరినగర్‌లో ఉంటూ సినిమా షూటింగ్‌లకు హెయిర్, మేకప్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. అక్కడే కెమెరా అసిస్టెంట్‌గా పని చేసే యల్నాటి శ్యామ్‌కుమార్ పరిచయమయ్యా డు. అతడితో చనువు పెరిగింది. ఈ నేపథ్యంలో 'నీవంటే నాకు ఇష్టం.. నేను నిన్ను పెళ్లి చేసుకుంటాను.. కలిసి జీవిద్దాం' అని చెప్పి... రెండేళ్లుగా ఆమెతో సహ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల క్రితం నుంచి ఆమెను కొట్టటం మొదలు పెట్టాడు. వేరే పెళ్లి చేసుకుంటానని బెదిరించేవాడు. ఈనెల 4న ఉదయం శ్యామ్‌కుమార్ తల్లిదండ్రులు, మామ, బావమరిది వచ్చి మాట్లాడి శ్యామ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లి చూపించి తీసుకొస్తామని తీసుకెళ్లారు. రాత్రి వరకు రాకపోవడమే కాకుండా ఎన్ని సార్లు ఫోన్ చేసినా శ్యామ్‌కుమార్ ఫోన్ తీయకపోవడంతో అతడి బావమరిదికి ఫోన్ చేసింది. అతను ఫోన్ తీసి శ్యామ్ మీ ఇంటికి రాడు.. ఏమి చేసుకుంటావో చేసుకో అని సమాధానం చెప్పాడు. దీంతో ఆ మహిళ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి



కరాటే, కుంగ్‌ఫూ బెల్టులు అందుకున్న వారితో సినీ నటుడు సుమన్, గ్రాండ్ మాస్టర్ రాజు, జయంత్ రెడ్డి, కృష్ణగౌడ్, తదితరులు

పంజాగుట్ట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పందించి పాఠశాల, కళాశాలలో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడానికి, శిక్షణ ఇప్పించడానికి సమయాన్ని కేటాయించాలని ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. షోటోకాన్ కరాటే, కుంగ్‌ఫూ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్, అకాడమీ వ్యవస్థాపకుడు సి.రాజు, జయంత్ రెడ్డి, బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ ఆర్.కృష్ణ గౌడ్‌తో కలిసి కరాటే, కుంగ్‌ఫూ మాస్టర్లకు వివిధ బెల్టులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. సమావేశంలో పలువురు గ్రాండ్ మాస్టర్లు, శిక్షకులు పాల్గొన్నారు.

బీటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి సైదులు

పంజాగుట్ట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): బహుజన టీచర్స్ ఫెడరేషన్(బీటీఎఫ్)పాత కమిటీని రద్దు చేసి, ఎన్నికల నియమావళి ప్రకారం గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికలు జరిగాయి. నూతన కమిటీని ఎన్నికల అధికారులు దేవ శంకర్, రేవెల్లి రాజయ్య ప్రకటించారు. గౌరవ సలహాదారులుగా బొల్లారం రాజయ్య, ఆరేపల్లి రాజయ్య, ఎర్ర రమేష్, కె.రామయ్య, బి.ఉషారాణి, అబ్దుల్ జమీల్ పాషా, నూనె మల్లేశం, శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడిగా కొమ్ము రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మందుల సైదులు, తెలంగాణ మల్టీ జోన్-1 అధ్యక్షుడిగా ఎలా కిషన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.బాబు, మల్టీ జోన్-2 అధ్యక్షుడిగా కె. సైదులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.భిక్షమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా టి.సుధీర్, జె.కృష్ణయ్య, రజియా బేగం, పి.నారాయణ, బి.రమేష్, ఏ.పుష్ప, ఎం.రాజయ్య, పి.భద్రయ్య, ఎస్.దేవేంద్ర, ఎల్.తిరుపతి నాయక్, జి.శేఖర్, బి.హరిసింగ్, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జిగా నేరెళ్ల బాబు, సాంస్కృతిక కార్యదర్శిగా జి.మల్లేశం, మరి కొంతమంది కార్యదర్శులుగా, కౌన్సిలర్స్‌గా, ఎన్నికయ్యారు.

మధురానగర్ కమిటీ ఎన్నిక



మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్‌తో మధురానగర్ నూతన కమిటీ ప్రతినిధులు

బోరబండ, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ సంఘాలు బస్తీల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ అన్నారు. గురువారం మధురానగర్ సంక్షేమ సంఘాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పి.వీరయ్య, అధ్యక్షుడిగా చెట్టి దేవేందర్, వర్కింగ్ పెసిడెంట్‌గా బబ్లూ, ఉపాధ్యక్షుడిగా ఎం.మహేష్, ప్రధాన కార్యదర్శి గా శివశంకర్, కోశాధికారిగా అంజనేయులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మహేష్ కాసుల, అశోక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తులకు ప్రత్యేక కౌంటర్



జీహెచ్‌ఎంసీ సర్కిల్ 18 కార్యాలయంలో దరఖాస్తులు తీసుకుంటున్న సిబ్బంది

ఖైరతాబాద్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం దరఖాస్తులను జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ కార్యాలయంలో స్వీకరిస్తున్నామని ఉపకమిషనర్లు జగన్, ప్రశాంతి పేర్కొన్నారు. సర్కిల్ 17, 18కు చెందిన వారు తమ దరఖాస్తులను అందజేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సర్కిల్ 17దరఖాస్తులను కింది అంతస్తులోని ఉపకమిషనర్ కార్యాలయంలో, సర్కిల్ 18 దరఖాస్తులను మొదటి అంతస్తులోని కొత్త భవన సముదాయంలో ఏర్పాటైన ప్రత్యేక కౌంటర్‌లో అందజేయవచ్చునని తెలిపారు. గృహజ్యోతి, 500కే గ్యాస్ సిలిండర్ల కోసం ఆహారభద్రతా కార్డు, ఆధార్‌కార్డు, ఇంటి విద్యుత్ బిల్లు ప్రతి, గ్యాస్ వివరాలు, ఫోన్ నెంబర్లను అందజేయాలని కోరారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై చర్చా గోష్ఠి



విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తున్న ప్రతినిధులు

ఖైరతాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): రాబోయే రోజుల్లో కృత్రిమ మేధ-యాంత్రిక అభ్యాసనం (ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ అండ్ మెషిన్ లెర్నింగ్) కోర్సు అన్ని రంగాల్లో విశేషంగా వినియోగింపబడుతుందని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ శేషం ఆనంద్ తెలిపారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) కళాశాల ఆధ్వర్యంలో ఏఐఎంఎల్ కోర్సుపై అంతర్ కళాశాలల విద్యార్థులచే చర్చాగోష్ఠి జరిగింది. ఇందులో తెలంగాణలోని పలు కళాశాలల నుంచి 140మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు పాల్గొని 55పరిశోధనా పత్రాలను అందజేశారు. ఉత్తమ పరిశోధనా పత్రాలకు నగదు బహుమతులు అందజేశారు. ఇందులో డాక్టర్ శేషం ఆనంద్ కోర్సుపై వివరణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కూర రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రెడ్డికి లయన్స్ క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు

ఎర్రగడ్డ, మార్చి 7(ఆంధ్రజ్యో తి): తిరుపతి రెడ్డికి లయన్స్ క్లబ్ -2023 బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు లభించింది. ఈసందర్భాన్ని పురస్కరించుకొని తిరుపతిరెడ్డి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈమధ్య జరిగిన హార్మోని రీజినల్ కాన్ఫరెన్స్ సభలో తనకు లయన్స్ కానాల పుల్లారెడ్డి లయన్స్ క్లబ్ సనత్‌నగర్ శాఖ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డును అందజేశారని తెలిపారు. సనత్ నగర్ శాఖ అధ్యక్షుడిగా తాను చేసిన సేవా కార్యక్రమాలకు తనకు ఈ అవార్డు అందజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు ఈ అమరేందర్ రెడ్డి, పి.పద్మ, ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెడిటేషన్ సెంటర్ ప్రారంభం

అమీర్‌పేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రజాహిత బ్రహ్మకుమారీస్ ఎస్ఆర్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ గ్రౌండ్ ఎదురుగా రాజయోగా మెడిటేషన్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ దివ్య దర్శన ప్రదర్శనను జలమండలి సీజీఎం ప్రారంభించారు. దేశ నలుమూలల్లో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలు ఒకేచోట దర్శించుకోవడం ఎంతో సౌభాగ్యమని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభ సూచించారు. కార్యక్రమంలో ప్రతినిధులు శ్రీనివాస్, దివాకర్, అచ్చమాంబ, అన్నపూర్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

లోన్ కిస్తీ కట్టలేదని రెండు బైక్‌లు, ఫోన్ తీసుకెళ్లారు

యుసుఫ్‌గూడ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): లోన్ డబ్బు కట్టలేదని తన వద్ద ఉన్న రెండు బైక్‌లు, ఒక ఫోన్ తీసుకెళ్లారని ఓ వ్యక్తి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పి.గణేష్ ఎస్ఆర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ల్యాబ్ టెక్నిషియన్. గణేష్ తన బైక్‌కు పెట్రోల్ కొట్టించేందుకు ఎస్ఆర్‌నగర్ భారత్ పెట్రోల్ పంపునకు వెళ్లినప్పుడు గతంలో అతడికి రూ.60 వేలు లోన్ ఇప్పించిన ప్రవీణ్ అడ్డుకుని లోన్ డబ్బులు కట్టలేదని గణేష్ బైక్ తీసుకెళ్లాడు. మళ్లీ ఈనెల 4వ తేదీ ప్రవీణ్ వచ్చి ఇంకా డబ్బు చెల్లించలేదని గణేష్ వద్ద ఉన్న మరో బైక్, ఓ సెల్‌ఫోన్ తీసుకెళ్లాడు. దీంతో గణేష్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ద్విచక్రవాహనం చోరీ

యుసుఫ్‌గూడ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. వెంగళరావునగర్‌లో నివాసముంటున్న జమ్ములమడుగు మోహన్‌కాంత్ సినిమా రంగంలో పని చేస్తుంటాడు. ఈనెల 5న తన పనులు ముగించుకొని సాయంత్రం ఇంటి వద్ద పార్కింగ్ చేశాడు. ఈనెల 6న ఉదయం 8గంటలకు పిల్లలను బడికి తీసుకెళ్లేందుకు చూడగా ద్విచక్రవాహనం కనిపించలేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ మృతి



మొయినుద్దీన్ (ఫైల్)

రాయదుర్గం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. బీరంగూడలో నివసిస్తున్న మొయినుద్దీన్(52) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం తెల్లవారు జామున 4.30గంటలకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సిగ్నల్ వద్ద ఉన్నాడు. అదే సమయంలో మసీద్‌బండ నుంచి లింగంపల్లి వైపు వేగంగా వెళ్తున్న కారు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మొయినుద్దీన్ తల డివైడర్‌కు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కొండాపూర్ జల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెం దాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 50 లక్షలు స్వాధీనం

రాయదుర్గం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 50లక్షలను ఎస్‌వోటీ పోలీసులు ఖాజాగూడలో పట్టుకున్నారు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో విక్రమ్ నగేష్ సికింద్రాబాద్‌నుంచి గుల్బర్గాకు కారులో రూ. 50లక్షలు తీసుకెళ్తున్నాడు. సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు ఖాజాగూడలో అతడిని అదుపులోకి తీసుకొని నగదు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణకు నిందితుడిని, కేసును రాయదుర్గం పోలీసులకు అప్పగించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

జీడిమెట్ల, మార్చి 7(ఆంధ్రజ్యోతి): అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి 59 బస్తాల బియ్యం, వాహనం స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మల రామారం మండలం, గోవింద్ తండాకు చెందిన మెడావత్ నవీన్ గురువారం వాహనంలో రేషన్ బియ్యం తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆల్విన్ కాలనీ జలకన్న హోటల్ వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా.. రూ. 15కు ఇళ్ల వద్ద కొనుగోలు చేసి ఎక్కువ ధరకు మెదక్‌కు చెందిన గోపాల్ అనే వ్యక్తికి విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. బియ్యం, వాహనం స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

బోయినపల్లిలో 400 సంవత్సరాల నాటి పురాతన శివాలయం

- శివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు
- తెలంగాణతో పాటు మహారాష్ట్ర కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివస్తారని అంచనా


బోయినపల్లిలో ఉన్న 400 సంవత్సరాల నాటి పురాతన శివాలయం

బోయినపల్లి, మార్చి 07 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ శివాలయాలలో సికింద్రాబాద్ బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పక్కన పోస్టాఫీస్ వెనకాల ఉన్న శివాలయం వీధిలోని 400 సంవత్సరాలు కాలం నాటి పురాతన శివాలయం ఒకటి. ఈ ఆలయంలోని లింగాన్ని పూజిస్తే వ్యాధులు నయమవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని, ముఖ్యంగా పెళ్లికానివారు, సంతానం లేనివారు ఈ ఆలయంలో అభిషేకాలు నిర్వహిస్తే భక్తులను అనుగ్రహించడానికి పరమేశ్వరుడు స్వయంగా వెలిశాడని భక్తుల విశ్వాసం. ఈ ఆలయంలోని శివలింగం మెరిసిపోతూ ఉంటుంది. నగరం నడిబొడ్డున ఉన్న ఈ క్షేత్రం పశ్చిమ చాళుక్య రాజు 8వ విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని గుర్తించి ప్రతిష్ఠించాడని, శాసనం ద్వారా తెలుస్తోంది. దశాబ్దాల క్రితం కార్తీక శుద్ధ పంచమి సోమవారం నాడు ప్రతిష్ఠ ఉత్సవం జరిగిందని అదే శాసనంలో స్పష్టంగా లిఖించారు. దాదాపు 400 ఏండ్ల చరిత్ర ఉన్న ఈ పురాతన శివాలయం కాల పరీక్షకు లోనై శిథిలమైపోయింది. కొన్నేండ్ల కిందట కొందరు భక్తులు పూనుకొని పునరుద్ధరించారు. ఆ తరువాత కొందరు భక్తుల సహకారంతో నూతన గర్భాలయాన్ని నిర్మించారు.

కాశీ విశ్వనాథ్ జ్యోతిర్లింగంతో పోలిక..

కాశీ విశ్వనాథ్ జ్యోతిర్లింగానికి బోయినపల్లి శివాలయంలోని లింగానికి చాలా పోలికలు ఉన్నాయని పండితులు చెబుతారు . ఈ ఆలయంలోని శివయ్యను పూజిస్తే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. అసలే శివుడు అభిషేక ప్రియుడు. ఐదు సోమవారాలు కానీ, ఐదు పౌర్ణమిలు కానీ, ఐదు మాస శివరాత్రులు కానీ మరకత లింగాన్ని అర్చిస్తే సకల కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. పౌర్ణమినాడు లింగాభిషేకం చేసిన జలాలతో స్నానం చేసిన వారికి వైకుంఠప్రాప్తి తథ్యమని చెబుతారు. అంతేకాదు బ్రహ్మ ముహూర్తంలో అభిషేకిస్తే పరమశివుడి కటాక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. మంగళవారం ఆంజనేయస్వామికి, ఆదివారం కాలభైరవుడిని పూజిస్తే సమస్త గ్రహదోషాలు తొలగిపోతాయని స్థల పురాణం. అంతేకాదు శివుడి కుమారుడైన సుబ్రహ్మణ్య స్వామి ఇక్కడ నాగుపాము రూపంలో సంచరిస్తూ ఉంటాడని ప్రతీతి. ఆలయానికి తరతరాలుగా ఈరంటి కుటుంబీకులే సేవలు చేస్తూ వస్తున్నారని, ప్రస్తుతం నిగ్వతరం వంశీకులు శ్రీనివాస్, రాధాకృష్ణ, రాజులు అన్నదమ్ములు ఆలయానికి సేవలు అందిస్తున్నారు. తంగిరాల లక్ష్మి, శివతేజ, తరుణి ప్రసాద్‌రావుల సహకారంతో ఆలయంలో పలు అభివృద్ధి పనులు, ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు.

శివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఆలయానికి, ఆలయ ప్రధాన కమాన్‌కు రంగులు వేస్తున్నారు. ఆలయ ప్రాంగణం నుంచి బోయినపల్లి హైవే వరకు స్వాగత తోరణాలను ఏర్పాటుచేస్తున్నారు. సంబంధిత ఉత్సవ నిర్వాహకులు ఆలయంలో తగిన ఏర్పాట్లు పూర్తిచేశారు. రాత్రంతా జాగరణ చేయడానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. శివరాత్రి వేడుకలను భారీ ఎత్తున నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయని ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ వెల్లడించారు.

నేటి కార్యక్రమాలు..

ఆలయంలో శివరాత్రి రోజున తెల్లవారు జాము నుంచే రుద్రాభిషేకం, అభిషేకం, అఖండ హారతి, సర్వదర్శనం, సాయంత్రం కళ్యాణమహోత్సవం, శనివారం అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



ఈసారి మహాశివరాత్రి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారని అంచనా. దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. మూడు రోజులపాటు నిర్వహించే వేడుకలకు, అన్నదాన కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలి.

\- శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త

ఆలయ అర్చకుడు ఓ సేవకుడే..



ఈ ఆలయం ఎంతో మహిమ కలిగింది. కానీ భక్తులకు ఈ ఆలయం చరిత్ర తెలియదు. భక్తులు రాకపోవడంతో ఆలయం నిర్వహణ కష్టంగా ఉంది. అర్చకుడికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి. అందుకే అర్చకుడు కూడా సేవాభక్తిభావంతో పూజలు చేస్తుంటాడు. కాబట్టి ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహాయ సహకారాలు అందించాలి.

\- రాధాకృష్ణ, ఆలయ ధర్మకర్త


స్పీకర్ గడ్డంప్రసాద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం ఇస్తున్న లష్కర్‌సాధన సమితి సభ్యులు

సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లా చేయాలి

బౌద్ధనగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా చేయాలని కోరుతూ గురువారం లష్కర్‌సాధనసమితి సభ్యులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డంప్రసాద్‌కుమార్‌ను, సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్‌ను కలిశారు. లష్కర్‌సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానకార్యదర్శి సాదంబాలరాజుయాదవ్, ఉపాధ్యక్షుడు శైలేందర్, సభ్యులు సునీల్‌ముదిరాజ్, అశోక్, జగ్గయ్య కృష్ణముదిరాజ్, అజీజ్, రవీంద్ర సాగర్ తదితరులు స్పీకర్ గడ్డంప్రసాద్‌కుమార్‌కు, ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు వినతిపత్రాలు సమర్పించారు. సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా కోసం చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.


విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న మనోహర్

చదువుపై శ్రద్ధ అవసరం

అడ్డగుట్ట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మనోహర్ అన్నారు. గురువారం అడ్డగుట్ట డివిజన్ ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుపై పిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ఉన్నత శిఖరాలకు వెళుతారన్నారు. వరల్డ్ విజన్ సంస్థ చాలా సార్లు ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ అంగన్‌వాడి సెంటర్, ప్రభుత్వ బడుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో వరల్డ్ విజన్ కో-ఆర్డినేటర్ అరుణా జ్యోతి, ఆర్గనైజర్ బాలమణి, బస్తీవాసులు హరి, రమేష్, నర్సింహాలు తదితరలుఉ పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై స్వర్గీయ మాధవరెడ్డి విగ్రహం పెట్టాలి

బౌద్ధనగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి స్వర్గీయ మాధవరెడ్డి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని మాధవరెడ్డి స్మారక సమితి కన్వీనర్ సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన వారాసిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్న మాధవరెడ్డి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని, ఘట్కేసర్-భువనగిరి రోడ్డును మాధవరెడ్డి రహదారిగా ప్రకటించాలని ఆయన కోరారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటూ గెలవదు

తార్నాక, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఎంపీ సీటును కూడా గెలవదని టీపీసీసీ అధికార ప్రతినిధి దయాకర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 పార్లమెంట్ సీట్లను గెలుస్తుందని, పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్, బీఎస్పీ పూర్తిగా ఉనికి కోల్పోతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు అడిగే అర్హత లేదని, రాష్ట్రానికి ఒక్క ఐఏఎం, ఐటీఐని కూడా మంజూరు చేయలేదని, వచ్చే ఎన్నికల్లో యువత బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.


మహిళా దినోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ హేమలత తదితరులు

ఎస్పీ కళాశాలలో మహిళా దినోత్సవం

పద్మారావునగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ (ఎస్పీ)కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ హేమలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.అమర్‌నాథశర్మ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు బాబు, రాజశేఖర్, మహిళా ఉపాధ్యాయులు, పరిపాలన అధికారి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని యువకుడి హత్య

బౌద్ధనగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని యువకుడు హత్యకు గురైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుడు ప్రభుదేవ్ గురువారం మధ్యాహ్నం రెండుగంటల పదిహేను నిమిషాల సమయంలో చిలకలగూడ అమర్‌టాకీస్ గల్లీ రైల్వేక్వార్టర్స్ 426/2 సమీపంలో ప్రధానరహదారి పక్కన మినీ జేసీబీతో చెత్తను తొలగిస్తుండగా అనుమానస్పద స్థితిలో యువకుడి మృతదేహం కనిపించింది. సమాచారమందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీమార్చురీకి తరలించారు. మృతుడి వయసు 25 నుంచి 30 సంవత్సరాలుంటాయని, మృతుడి ఒంటిపై రక్తపుగాయాలున్నాయని, ఎక్కడో హత్యచేసి ఇక్కడకుతెచ్చి మృతదేహాన్ని పడేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. అనుమానస్పదస్థితి మృతిగా కేసును నమోదుచేసి దర్యాప్తు చేపట్టామని ఇన్‌స్పెక్టర్ అనుదీప్, ఎస్సై కిషోర్‌లు తెలిపారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొంతమంది వ్యక్తులు మృతదేహాన్ని ఇక్కడ పడేసినట్లు సీసీ కెమెరాల పుటేజీల ద్వారా పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. మృతునికి సంబంధించిన వారు మృతదేహాన్ని గుర్తిస్తే చిలకలగూడ పోలీసులకు నేరుగా లేదా ఫోన్‌నెంబర్లు 040-27853597, 8712660218కు సమాచారమందించాలని పోలీసులు కోరారు.

మహిళా సంక్షేమమే మోదీ ప్రభుత్వ ధ్యేయం

సికింద్రాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మహిళా సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ధ్యేయమని, ఈ దిశగా గత పది సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ మడ్‌ఫోర్ట్‌లో నూతనంగా నిర్మించిన సఖీభవన్‌ను ఆంధ్ర, తెలంగాణ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ రాకేష్ మనోచా, కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశేఖర్, మధుకర్‌నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత మోదీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముస్లీం మహిళల కోసం ప్రత్యేక చొరవ తీసుకుని త్రిబుల్ తలాక్‌ను రద్దుచేయించారని గుర్తుచేశారు. అనంతరం బోర్డు సీఈవో మధుకర్‌నాయక్ మాట్లాడుతూ.. రక్షణశాఖ ప్రత్యేక చొరవ తీసుకుని మహిళల సంక్షేమం కోసం సఖీభవన్‌ను నిర్మించిందని తెలిపారు. ఒంటరిగా ఉంటూ ఉద్యోగాలు చేసుకునే మహిళలకు, ఇతర ప్రాంతాల నుంచి వివిధపనుల నిమిత్తం నగరానికి వచ్చిన మహిళలకు ఈ భవన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో మహిళలకు వసతితో పాటు వైద్యసేవలను అందిస్తున్నామని అన్నారు. వసతి గృహంలో ఉండే మహిళలకు 12 సంవత్సరాలలోపు పిల్లలుంటే వారి అలనాపాలన చూసుకునేందుకు ఒక కేర్‌టేకర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, కంటోన్మెంట్ బోర్డు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సఖీభవన్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రక్షణశాఖ అధికారులు రాకేష్, సోమశేఖర్ తదితరులు

కేంద్ర ప్రభుత్వంతో వైఎంసీఏ ఎంవోయూ

రెజిమెంటల్‌బజార్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఈశాన్య రాష్ట్రమైన నాగాలాండ్‌లో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వంతో గ్రేటర్ హైదరాబాద్ వైఎంసీఏ మెమోరండం ఆఫ్ అగ్రిమెంట్ కుదుర్చుకుంది. గురువారం ఢిల్లీలోని విగ్యాన్ భవన్‌లో జరిగిన నార్త్ ఈస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో ఈశాన్య ప్రాంతాల పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధి శాఖమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో ఆ శాఖ అధికారులు ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ వైఎంసీఏ ప్రధాన కార్యదర్శి లియోనార్డ్ షైరిన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పై వ్యాపార సామగ్రి పెడితే జరిమానా


చలాన్ విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

రెజిమెంటల్ బజార్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుమీద వెళ్లే ఆర్టీసీ, ఇతర వాహనాలకు అంతరాయం కలిగేలా షాపుల ముందు వ్యాపార సామగ్రీ, వాహనాలు పెట్టే వారికి గోపాలపురం ట్రాఫిక్ పోలీసులు చలాన్‌లు విధించారు. నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు ఆదేశాల మేరకు గురువారం రోప్‌లో భాగంగా ప్రత్యేకడ్రైవ్ నిర్వహించారు. మదర్‌థెరిస్సా విగ్రహం నుంచి రైల్వే స్టేషన్ రోడ్డులో ప్రధాన రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు తనిఖీలు ఉంటాయని ఎస్సై బసు తెలిపారు. ఎస్సై సతీష్, క్రేన్ సిబ్బంది రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే..

ప్రతి ఒక్కరూ చెత్తను చెత్త ఆటోలలో మాత్రమే వేయాలని, బహిరంగ ప్రదేశాలలో వేస్తే రూ.1000 జరిమానా విధిస్తామని జోనల్ కమిషనర్ రవికిరణ్ తెలిపారు. గురువారం మోండా మార్కెట్ డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లోని హోటల్స్, లాడ్జీలు, దుకాణా నిర్వాహకులకు చెత్త ఆటోలలోనే వేయాలని అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఏ రేణులత, సానిటరీ జవాన్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

మెడిటేషన్ సెంటర్ ప్రారంభం


రాజయోగ మెడిటేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ప్రభు

అమీర్‌పేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): నేడు జరుగనున్న మహా శివరాత్రి పర్వదిన్నాన్ని పురస్కరించుకుని ప్రజాహిత బ్రహ్మకుమారీస్ ఎస్ఆర్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జీహెచ్ఎంసీ గ్రౌండ్ ఎదురుగా రాజయోగ మెడిటేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ దివ్య దర్శన ప్రదర్శనను జలమండలి సీజీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దేశ నలుమూలల ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలు ఒకేచోట దర్శించుకోవడం ఎంతో సౌభాగ్యమని, శివరాత్రి రోజు భక్తులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ప్రభు కోరారు. బ్రహ్మకుమారీస్ రాజయోగ బోధకులు కల్పన విద్యా, సత్యవతి ప్రభుకు ఈశ్వరీయా కానుక ప్రసాదం అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శ్రీనివాస్, దివాకర్, అచ్చమాంబ, అన్నపూర్ణ, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

మార్కెట్ ఇన్‌స్పెక్టర్‌గా రాఘవేందర్


రాఘవేందర్

రెజిమెంటల్‌బజార్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ ఇన్‌స్పెక్టర్‌గా రాఘవేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ రామక్రిష్ణ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న రాఘవేందర్ బదిలీపై వచ్చారు. డీఐగా పదోన్నతి పొంది గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ ఎస్‌హెచ్‌వోగా మార్కెట్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు.


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బిక్షపతిమాదిగ

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

బౌద్ధనగర్, మార్చి7(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 10వ తేదీన తలపెట్టిన మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి(ఎమ్మార్పీఎస్), మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) అనుబంధ సంఘాల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బిక్షపతిమాదిగ కోరారు. గురువారం మధురానగర్ కమ్యూనిటీహాలులో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాదిగలంతా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా అధికారప్రతినిధి మల్లికార్జున్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికారప్రతినిధి శేఖర్‌మాదిగ, ముఖ్యనాయకులు సామ్యూల్‌మాదిగ, సీతారాంమాదిగ తదితరులు పాల్గొన్నారు.

పెచ్చులూడిన ఇంటి పైకప్పు

అడ్డగుట్ట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఒక్కసారిగా ఇంటి పైకప్పు పెచ్చులూడిపోవడంతో తృటిలో ప్రాణాపాయం తప్పిన ఘటన ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలో జరిగింది. ఘటన స్థలాన్ని సీపీఐ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు సీపీఐ నాయకులు పరిశీలించారు. ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలో ఓ ఇంట్లో శోభ కుటుంబ సభ్యులు ఉంటారు. బుధవారం రాత్రి ఒక్కసారిగా ఇంటిపై కప్పు పెచ్చులు ఊడి పడిపోయి శబ్దం రావడంతో కుటుంబ సభ్యులు ప్రాణాపాయ నుంచి తప్పించుకున్నారు. ఈ ఇంటిని గురువారం సీపీఐ నాయకులు బాబు, మల్లేష్, బాలరాజు, తదితరులు సందర్శించారు.

కలిసి జీవిద్దామని.. మోసం చేశాడు

యుసుఫ్‌గూడ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): నీవంటే నాకు ఇష్టం.. పెళ్లి చేసుకొని కలిసి జీవిద్దాం... అని చెప్పి కొన్నాళ్ల తరువాత మోసం చేసి వెళ్లాడని ఓ మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం పెద్దసీది గ్రామానికి చెందిన మహిళకి ఒడిశా రాష్ట్రం పార్లకిమిడి గజపతి జిల్లాకు చెందిన నారాయణ అనే వ్యక్తితో 2005లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు పుట్టారు. దంపతులిద్దరూ జీవనోపాధి కోసం నగరానికి వచ్చారు. నారాయణ నగరానికి వచ్చిన కొంత కాలానికి మద్యానికి బానిసై భార్యను వేదిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆమె తన భర్త నుంచి 2020లో విడిపోయి యూసుఫ్‌గూడ యాదగిరి నగర్‌లో ఉంటూ సినిమా షూటింగ్‌లకు హెయిర్, మేకప్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. కెమెరా అసిస్టెంట్‌గా పని చేసే యల్నాటి శ్యామ్‌కుమార్ పరిచయమయ్యాడు. అతడితో చనువు పెరిగింది. ఈ నేపథ్యంలో నీవంటే నాకు ఇష్టం.. నేను నిన్ను పెళ్లి చేసుకుంటాను.. కలిసి జీవిద్దామని చెప్పి... రెండేళ్లుగా ఆమెతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆరు నెలల క్రితం నుంచి కొట్టటం మొదలు పెట్టాడు. వేరే పెళ్లి చేసుకుంటానని బెదిరించేవాడు. ఈనెల 4న ఉదయం శ్యామ్‌కుమార్ తల్లిదండ్రులు, మామ, బావ మరిది వచ్చి మాట్లాడి శ్యామ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లి చూపించి తీసుకొస్తామని చెప్పి వెళ్లారు. రాత్రి వరకు రాకపోవడంతో ఎన్ని సార్లు ఫోన్ చేసినా శ్యామ్‌కుమార్ ఫోన్ తీయకపోవడంతో అతడి బావ మరిదికి ఫోన్ చేసింది. అతను ఫోన్ తీసి శ్యామ్ మీ ఇంటికి రాడు.. ఏమి చేసుకుంటావో చేసుకో అని సమాదానం చెప్పాడు. దీంతో ఆ మహిళ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ద్విచక్రవాహనం చోరీ

యుసుఫ్‌గూడ, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. వెంగళరావునగర్‌లో నివాసముంటున్న జమ్ములమడుగు మోహన్‌కాంత్ సినిమా రంగంలో పని చేస్తుంటాడు. ఈనెల 5న తన పనులు ముగించుకొని సాయంత్రం ఇంటి వద్ద పార్కింగ్ చేశాడు. ఈనెల 6న ఉదయం 8గంటలకు పిల్లలను బడికి తీసుకెళ్లేందుకు చూడగా ద్విచక్రవాహనం కనిపించలేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


ఉద్యాన్ పార్క్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బోర్డు నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ

కంటోన్మెంట్ ఉద్యాన్ పార్కు ప్రారంభం

మారేడ్‌పల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ కాలనీలో ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు వేల చదరపు గజాలలో అన్ని హంగులతో నిర్మించిన కంటోన్మెంట్ ఉద్యాన్ పార్కును కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఉద్యాన్ పార్కులో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్కు, స్కేటింగ్ స్టేడియం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం కలిగిన మైదానాన్ని స్థానిక కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు ప్రెసిడెంట్ కె.సోమశేఖర్, బోర్డు నామినేటెడ్ మెంబర్ జి.రామకృష్ణ, సీఈఓ మధుకర్ నాయక్, ఇంజనీర్‌లు, అధికారులు, నాయర్, గోపాలదాస్ కృష్ణ, ఉమాశంకర్, ఫణికుమార్, దినేష్, ఎం.రాజకుమార్, దేవేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సూచనలతో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో

- ఎంపీ డాక్టర్ లక్ష్మణ్


ఉపాధ్యాయుల అభిప్రాయాలను డ్రాప్ బాక్స్ ద్వారా సేకరిస్తున్న డాక్టర్ లక్ష్మణ్

సికింద్రాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల సలహాలు, సూచనలతోనే బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో రూపొందిస్తామని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ మేనిఫెస్టో రూపొందించనున్న నేపథ్యంలో అన్నివర్గాల ప్రజల సూచనలు తీసుకోవడంలో భాగంగా గురువారం సికింద్రాబాద్ ఆర్‌జీఆర్ సిద్ధాంతి కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది అభిప్రాయాలను డ్రాప్‌బాక్స్ ద్వారా సేకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కళాశాల చైర్మన్ పి.ఎల్.శ్రీనివాస్, ఓబీసీ మహిళా మోర్చా అధికార ప్రతినిధి అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా సమ్మేళనాలను విజయవంతం చేయాలి

బర్కత్‌పుర, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో నిర్వహించే ఓబీసీ మోర్చా సమ్మేళనాలను విజయవంతం చేయాలని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభసభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ నెల 10న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని, దీనిలో కులసంఘాలను భాగస్వాములను చేయాలని సూచించారు. గురువారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ టి.రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, నాయకులు చంద్రశేఖర్, ఎడెల్లి అజయ్ కుమార్, సి.కృష్ణగౌడ్, సందీప్‌సాయి, వినయ్‌కుమార్, లక్ష్మీనారాయణ, మేకల సారంగపాణి, పూస రాజు, సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్'

హైదరాబాద్, మార్చి7 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నేత కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జెల కాంతం విమర్శించారు. రాజకీయాలపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో గజ్జెల కాంతం విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ తెచ్చిన అన్ని చట్టాలకు మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలిశారని.. ప్రధానిని ఒక ముఖ్యమంత్రి పెద్దన్న అంటే తప్పేమీ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల అవసరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసమే సీఎంగా రేవంత్‌రెడ్డి పీఎం మోదీకి వినతిపత్రాలు ఇచ్చారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని అందుకే బీఎస్పీతో సైతం పొత్తుకు సిద్ధపడుతున్నారని విమర్శించారు.

నిరుద్యోగ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకట్

చిక్కడపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం రాత్రి చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో ఆయన మాట్లాడారు. సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పోస్టుల సంఖ్యను పెంచేలా ప్రయత్నిస్తానన్నారు.

రసాయనశాస్త్రంలో విస్తృత పరిశోధనలు జరగాలి


జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న ప్రొ. గోవర్ధన్ మెహతా తదితరులు

తార్నాక, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని రసాయనశాస్త్రంలో పరిశోధనలు మరింత విస్తృతంగా జరపాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హెచ్‌సీయూ) మాజీ వీసీ ప్రొ.గోవర్ధన్ మెహతా అన్నారు. నేచర్ ఇన్‌స్పైర్డ్ ఇనిషియేటివ్స్ ఇన్ కెమికల్ ట్రెండ్స్ అనే అంశంపై తార్నాకలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొ. గోవర్ధన్ మెహతా మాట్లాడుతూ మానవజాతి ఆరోగ్య పరిరక్షణకు రసాయనశాస్త్రం, జీవశాస్త్రంలో సమన్వయంతో కలిసి పనిచేసినప్పుడే అద్భుత ఫలితాలను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. సదస్సు కన్వీనర్ డా. సీహెచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌తరాలకు ఉపయోగపడేవిధంగా నూతన ఆవిష్కరణలు ఏవిధంగా చేయాలి అనే దానిపైన మూడురోజుల అంతర్జాతీయ సదస్సులో విస్తృతంగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డా.చంద్రశేఖర్, ఐఐసీటీ డైరెక్టర్ డా.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిద్దెతోటలు సాగుచేసిన వారికి పురస్కారాలు

హైదరాబాద్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మిద్దెతోటలు సాగుచేసిన వారికి రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. హైదరాబాద్‌లోని ఎఫ్‌టీసీసీఐలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని 24 మందికి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రైతునేస్తం కార్యక్రమంలో మిద్దెతోటల అంశాన్ని కూడా చేరుస్తామని హామీ ఇచ్చారు. మహిళలు మిద్దెతోటలపై దృష్టిపెట్టాలని, ఇంటిల్లిపాదికి అవసరమయ్యే కూరగాయలు పండించాలని, ఆరోగ్య తెలంగాణను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, పిన్నక పద్మ పాల్గొన్నారు.

పిస్తాహౌజ్‌లో దాడికి పాల్పడిన ఆరుగురి రిమాండ్

రాజేంద్రనగర్, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ఈ నెల 3న అర్ధరాత్రి 12:30 గంటలకు ఉప్పర్‌పల్లి పిస్తాహౌజ్‌లోకి వెళ్లి అక్కడ భోజనాలు చేస్తున్న కస్టమర్లతో పాటు సిబ్బందిపై దాడి చేసిన కేసులో ఆరుగురు వ్యక్తులను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. నౌ నంబర్‌కు చెందిన అయూబ్, తాజుద్దీన్, బాబా, షరీఫ్, బబ్లా అలియాస్ ఇమ్రాన్, ముస్తాఫా పిస్తా హౌజ్‌కు వెళ్లి అర్ధరాత్రి బిర్యానీ అడిగారు. సమయం మించిపోయింది. బిర్యానీ లేదని అక్కడున్న మేనేజర్ మతిన్ తెలిపాడు. దీంతో రెచ్చిపోయిన ఆ ఆరుగురు వ్యక్తులు హోటల్‌లో ఉన్న వారిపై, సిబ్బందిపై దాడి చేశారు. మేనేజర్ మతిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.